నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
14 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు పల్నాడు



## పాతాళానికి పైపులేసినా
# తాగునీరు దొరికేనా..!!

**జలం గరళం .!!**

- తాగేది... శుద్ధ జలమేనా?
- "ఆర్ ఓ" నీటి వ్యాపారం.
- ఉమ్మడి జిల్లాలో తాగునీటికి తహతహ
- భూగర్భ జలాలు విషపూరితం
- వర్షపు నీరే పరిష్కారం
- షాకింగ్ విషయాలు వెల్లడిస్తున్న నిపుణులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వేసవి వచ్చింది. భానుడు చండ ప్రచండ మైన ఎండలతో చెలరేగిపోతున్నాడు.. దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పాతాళానికి పైపులు వేసినా గుక్కెడు నీరు దక్కని పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. చెరువుల్లో ఉన్న నీరు ఎండకు సరసలా కాగి రంగు మారి గుక్కెడు నీళ్ల నోట్లో పోసుకుని పుక్కిలిద్దామన్న రోగాలు వస్తాయనే భయం వెంటాడుతోంది. తాగునీటి సమస్య ఎదురై బిందెడు నీళ్ల కోసం మైళ్ళ దూరం పరిగెత్తాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొంతమంది మినరల్ వాటర్ పేరుతో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు లేని నీటిని బాటిల్స్ లో నిల్వచేసి అమ్ముతున్నారు. అనేక గ్రామాల్లో చెరువులు పూడిపోయి, గుర్రపు డెక్క ఆకు అల్లుకుపోయి ఎండకు ఎండి, చెరువు నీటిలో తడిసి కుళ్ళిపోయి నీటి రంగు మారి దుర్గంధ భరితంగా మారుతోంది. గత్యంతరం లేక ఇలాంటి నీటిని తాగుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. చివరికి గ్రామీణ ప్రాంతాల్లో కూడా భూగర్భ జలాలు ఇంకిపోయాయి. కన్నీళ్లే తాగునీరుగా మారాయి. నూటికి 80 శాతం జనం తప్పని పరిస్థితిలో ఇలాంటి కలుషితమైన నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. పల్నాడు జిల్లాలో తండాల్లో నీరు దొరకక చలమల చెంతకు పరుగులు తీస్తున్నారు. ప్రజారోగ్యానికి చేటు కలిగించే అనేక ప్రమాదకర రసాయనాలు నీటిలో కలుస్తున్నాయి. వేసవిలో స్వచ్ఛమైన **నీరు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది...**

నీటి కొరత, నాణ్యత నేడు ప్రజలను వేధిస్తున్న పెద్ద సమస్యలు. గంగ, గోదావరి, కృష్ణా, కావేరి, యమున, నర్మద తదితర జీవనదులు ఉప్పొంగే దేశంలో– జల సంక్షోభం తీవ్రరూపుదాల్చడం గమనార్హం. పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయనాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో భూగర్భ, ఉపరితల జల వనరులు కలుషితమైన నేపథ్యంలో తరుణోపాయం తెలియని సందిగ్ధావస్థ నెలకొంది. నల్లా నీటిపై భరోసా లేక శుద్ధజలం పేరిట అమ్మే నీటిని కొనుక్కుని తాగుతున్నా రోగాలు తప్పడం లేదు. ప్రజల అవసరాలు, బలహీనతలే పెట్టుబడిగా పుట్టుకొచ్చిన శుద్ధజల కేంద్రాలు ప్రమాణాలకు పాతరేసి తాగేయోగ్యత లేని నీటినే డబ్బాల్లో నింపి ప్రజారోగ్యంతో వ్యాపారం చేస్తున్నాయి. ఈ క్రమంలో అక్రమ శుద్ధ జల కేంద్రాలపై జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసింది. మొత్తం శుద్ధిచేసే జలాల్లో 60 శాతం నీటిని వెనక్కు ఇచ్చే సామర్థ్యంలేని రివర్స్ ఆస్మోసిస్ (ఆర్ఓ) ప్లాంట్లను డిసెంబర్ 31 లోగా నిషేధించకపోతే జనవరి నుంచి సదరు అధికారుల జీతాల్లో కోత పెట్టాలంటూ కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు ఆదేశాలిచ్చింది. మొత్తం కరిగిన లవణాల సాంద్రత (టీడీఎస్) లీటర్‌కు 500 మిల్లీ గ్రాములకంటే తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆర్ఓ నీటిని

మిగతా 2వ పేజీలో





## సంక్షేమ పథకాల అమలు
# సీఎం జగన్‌కే సాధ్యం

- పొన్నూరు వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ స్పష్టం
- చేబ్రోలులో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తిరిగి జగన్ ను సీఎం గా గెలిపిస్తాయని పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన చేబ్రోలు ఆయన విస్తృతంగా పర్యటించారు.గడపగడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చేబ్రోలు లోని పలు ప్రాంతాల్లో తిరిగేటప్పుడు స్థానికులు చెబుతున్నారు సమస్యలను నమోదు చేసుకుంటున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాను నియోజకవర్గంలో ఉండి ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు చేసేందుకే సమయాన్ని కేటాయిస్తానని అంబటి చెప్పారు. వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావటం చారిత్రాత్మక అవసరం అని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మురళి చెప్పారు. చేబ్రోలు లోని గొల్లపాలెం ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. ఆయన వెంట చేబ్రోలు, పొన్నూరు వైకాపా నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు

మిగతా 2వ పేజీలో



# రానున్నది కూటమి ప్రభుత్వమే

- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ
- ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు
- ఏప్రిల్ నుండి రూ 4000 పింఛన్ పంపిణీ
- తాడికొండ ప్రజా గళంలో చంద్రబాబు హామీ

**తాడికొండ మేజర్ న్యూస్ :** మరో రెండు మాసాలు ఓపిక పట్టండి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అమరావతి రాజధానిగా ఉంటుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియోజకవర్గ

మిగతా 2వ పేజీలో

## చంద్రబాబుకు ఉన్నంత నెగెటివిటీ నాకు లేదు

### ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** చంద్రబాబుకు ఉన్నంత నెగెటివిటీ తనకు లేదని,ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.మేమంత సిద్ధం బస్సు యాత్ర శనివారం మంగళగిరి కి చేరుకొంది. మంగళగిరి పరిధిలోని సీ కే కన్వెన్షన్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేనేత కార్మికులతో ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు.గత చంద్రబాబు పాలనను మీరు చూశారు...58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు... ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడని, 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశాడని, 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోమని సూచించారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని,గతంలో 98 శాతం హామీలను ఎగ్గొట్టారని,2 శాతం హామీలను మాత్రమే నెరవేర్చారని గుర్తుచేశారు. దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని, నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనదని, పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చిందని తెలిపారు.50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదేనని, దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు. పేదలకు మంచి జరిగితే అడ్డుకునే వాడు రాజకీయ నాయకుడా?.మేనిఫెస్టోలో చెప్పే ప్రతీ హామీని నెరవేర్చిన ప్రభుత్వం మనదని అన్నారు. మంగళగిరిలో పేదలకు 54వేల ఇళ్ల స్థలాలు ఇస్తే చంద్రబాబు అడ్డుకున్నాడని,మీ ఇళ్ల పట్టాలు అడ్డుకున్నది చంద్రబాబే అని పేర్కొన్నారు. అందుకే ఓటు వేయమని అడిగినప్పుడు చంద్రబాబును నిలదీయండి' అని కోరారు.

## రానున్నది కూటమి ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమైన తాడికొండలో శనివారం ప్రజాగళం జరిగింది. ఈ సందర్భంగా రాజధాని ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. అమరావతి కోసం మహిళలు త్యాగం చేశారని మీ త్యాగం వృధా కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతా అభివృద్ధి జరగాలన్నదే తమ లక్ష్యం అన్నారు. వైజాగ్ ను ఆర్థిక నగరం గాను అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను అధికారంలో ఉండగానే 1995లో సైబరాబాద్ ను అభివృద్ధి చేశానని ఆనాడు ఎకరం రూ.లక్ష ఉందని అభివృద్ధి అనంతరం నేడు అక్కడ ఎకరం భూమి రూ. 100 కోట్లు ఉందని చెప్పారు. నేడు దేశంలోనే హైదరాబాదు ఆదర్శ నగరంగా నిలిచిందని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు జూన్ నాలుగున ఫలితాలు వస్తాయి, టిడిపి అధికారంలోకి వస్తుంది రాజధానిలో ఉత్సవాలు నిర్వహిస్తాం జగనా సురను వధిస్తామన్నారు. 10 కోట్లతో నిర్మించిన ప్రజా వేదికను జగన్ కూల్చివేశారని దానిని తిరిగి నిర్మిస్తామన్నారు. అమరావతి విషయంలో తాను ఎంతో ఆవేదన చెందానని ,అసెంబ్లీ కౌరవ సభ కాదని గౌరవ సభగా ఉంటుందన్నారు.జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ ఖర్చు రూ. 20 కోట్లు అని, కరుడుగట్టిన ఉగ్రవాది జగన్ అన్నారు. తన 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఇలాంటి నీచ ఆర్థిక నేరస్థుడును చూడలేదన్నారు. తాను అధికారంలో ఉండగా పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశానని తద్వారా పట్టిసీమ ద్వారా కృష్ణకు 150 టీఎంసీ నీటిని అందించామన్నారు. నదులను అనుసంధానం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు పాలిచ్చే ఆవును వదిలిపెట్టి తన్నే దున్నను తీసుకువచ్చారని వ్యంగంగా మాట్లాడారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ని నిర్వహిస్తామని, రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు .ఉద్యోగులకు పిఆర్సి, టీఏ, డీఏలు ఇవ్వటం లేదన్నారు. 26 వేల పోలీసు ఉద్యోగాలు ఏమి అయ్యాయని నిలదీశారు. రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా మారాయని ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధానిలోకి టాప్ యూనివర్సిటీలైన విట్ ,ఎస్ ఆర్ ఎమ్ లను తీసుకు వచ్చామని, తద్వారా రాజధాని పరిసర వాసులకు ఉపాధి అవకాశాలు లభించాయి అన్నారు అమరావతిని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. తాడికొండను పట్టివేదిస్తున్న మంచినీటి సమస్యను తీరుస్తామని, కొండ మల్లికార్జున స్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్డు నిర్మిస్తామని, అలాగే ఎస్సీలకు ఎకరం భూమి స్మశాన స్థలాన్ని కేటాయిస్తామని, రాజధాని సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ప్రధాన రహదారి వెంట ఇల్లు కోల్పోయిన వారిని ఆదుకుంటామని, అలాగే ఫిరంగిపురం కార్మిల్ మాత కొండకు సైతం ఘాట్ రోడ్డును ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు ఎంపీ అభ్యర్థి పి చంద్రశేఖర్, తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పాతాళానికి పైపులేసినా తాగునీరు దొరికేనా..!!

(మొదటి పేజీ తరువాయి)

నిషేధించాలని ఉత్తర్వులిచ్చింది. దీనిపై స్టే విధించాలంటూ ఆర్ఓ ప్లాంట్ల తయారీదారుల సంఘం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, కేంద్రంలోని సంబంధిత శాఖను సంప్రతించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. అయితే, ఆర్ఓ నీటిని పూర్తిగా పక్కనపెట్టేయలేని పరిస్థితులూ ఉన్నాయి. ఆర్ఓ నీటిని కలుషిత నీటికి ప్రత్యామ్నాయంగానే మాత్రమే కాకుండా, ఫ్లోరైడ్, లోహాల గాఢత, హానికర మూలకాల ముప్పు ఎక్కువగా ఉన్నచోట వాటి నుంచి బయటపడేందుకు ప్రజలు శుద్ధజలం వాడుతున్నారు. ఉదాహరణకు ఉభయ గోదావరి జిల్లాల్లో రెండు పంటలకు వినియోగిస్తున్న రసాయన ఎరువులు, పురుగు మందులు, రొయ్యల సాగు వ్యర్థాలు, ఆక్వాకు వినియోగిస్తున్న ఉప్పు జలాల కారణంగా చాలా ప్రాంతాల్లో తాగు, సాగు నీరుకలుషితమైంది. ఆర్ఓ పరిజ్ఞానంతో శుద్ధి చేస్తేతప్ప ఈ నీటిని తాగడానికివినియోగించలేని దుస్థితి నెలకొంది. నీరు స్వచ్ఛంగా కనిపించినంత మాత్రాన నాణ్యత ఉన్నట్లు కాదు. కంటికి కనిపించని క్షారత్వం, ఆమ్లత్వం, భార లోహాల గాఢత్వం పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తుంది. అందువల్ల భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం శుద్ధిచేసిన నీటికి, సాధారణ యంత్రాలతో శుద్ధి చేసిన నీటికి మధ్య తేడా పెద్దగా తెలియదు. రుచి, నాణ్యతను మినహాయిస్తే చూడటానికి రెండూ ఒకేలా కనిపిస్తాయి. సరిగ్గా ఈ అంశమే ఆర్ఓ ప్లాంట్ల నిర్వాహకులకు కాసులు కురిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్న రక్షిత నీరు, అక్కరకు రాకుండా పోతుంటే ప్రైవేటు శక్తులు సరఫరా చేసే ఆర్ఓ నీరే దిక్కవుతోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అంతటా శుద్ధజలం పేరిట నాణ్యత లేని నీరే ముంచెత్తుతోంది. స్థానిక ప్రభుత్వాలు సరఫరా చేసే నల్లా నీటిని కాదని, శుద్ధజలం పేరిట ఇలాంటి డబ్బా నీటివైపు ప్రజలు మళ్లడానికి కారణాలు లేకపోలేదు. తెలుగు రాష్ట్రాల్లో భారీసంఖ్యలో తాగునీటి జలాశయాలు, రక్షిత మంచినీటి పథకాలు ఉన్నా నిర్వహణ అధ్వానంగా ఉంటోంది. సకాలంలో జలాశయాలు, ట్యాంకులను శుభ్రం చేయకపోవడం, లీకేజీల కారణంగా కుళాయిల ద్వారా వచ్చే నీళ్లు కలుషితమవుతున్నాయి. స్థానిక సంస్థల సిబ్బంది క్లోరినేషన్ వరకు పరిమితమై, అదే నీటిని పైపుల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర విభజనకు ముందు 2009లో, అనంతరం 2014 తరవాత ఉభయ రాష్ట్రాల్లో పంపిణీ చేసిన నీటిపరీక్ష కిట్లను ఎక్కడా వాడిన దాఖలాలు లేవు. పలు నగరాలు, పట్టణాల్లో 30-40 ఏళ్ల క్రితం తవ్వి వేసిన గొట్టంమార్గాలు తుప్పుపట్టి, చిల్లులు పడి శిథిలమయ్యాయి. వాటిపక్కనే మురుగునీటి పారుదల వ్యవస్థా ఉండటంతో... రెండూ కలిసిపోయి తాగునీరు కలుషితమవుతోంది. నాణ్యత, నిర్వహణనుబట్టి రెండు మూడు దశాబ్దాలకోసారి భూగర్భ గొట్టంమార్గాల్ని మార్చాల్సి ఉన్నా, ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఫలితంగా సర్కారు సరఫరా చేసే తాగునీటిపై నమ్మకం కుదరక, వాటిని తాగేందుకు జనం విముఖతచూపుతున్నారు.

**వాన నీరే పరిష్కారం?**

ఏటికేడు భూగర్భ జలాలు తగ్గిపోతుండటం, పురుగు మందుల అవశేషాలు, భారలోహ మూలకాలతో భూమి లోపలి జలం కలుషితమవుతుండటం వల్ల బోరు నీటి వాడకం శ్రేయస్కరం కాదని అధ్యయనాలుచెబుతున్నాయి. ఈ క్రమంలో అన్ని రకాల నీటి వనరులు కలుషితమైన పరిస్థితుల్లో వర్షం నీటిని ఒడిసిపట్టి శుద్ధిచేసుకొనితాగడంకంటే మించిన ప్రత్యామ్నాయం లేదు. భూగర్భ జల గాఢత తగ్గాలన్నా, ఉప్పునీటి సమస్యకు పరిష్కారం దక్కాలన్నా వాననీటిని భూమిలోకి ఇంకించాల్సిందే. అప్పుడే పాతాళ జలం స్వచ్ఛంగా మారుతుంది. ఇందుకు ప్రభుత్వాలు ఇళ్లల్లో ఇంకుడు గుంతలు, పొలాల్లో బోరు రీఛార్జి ఛాంబర్ల నిర్మాణాల్ని రాయితీల ద్వారా ప్రోత్సహించాలి. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వం సరఫరా చేసే నల్లా నీటిలో టీడీఎస్300మి.గ్రా.లోపు, ఖనిజాలు సమతౌల్యంగా ఉంటే ఆ నీటినే కాచి వడపోసి తాగడం ఉత్తమం. ఆర్ఓ నీటికి ఐఎస్ఐ గుర్తింపు ఉండాలని నిపుణుల సూచన. ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు, నియంత్రణకు పటిష్ఠమైన నిబంధనలు రూపొందించాలి. బీఐఎస్ నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా స్థలం, యంత్రాలు, సిబ్బంది, శుద్ధి ఏర్పాట్లు ఉంటేనే నీటిప్లాంట్లకుఅనుమతులివ్వాలి. డబ్బానీటిపై పంచాయతీ, రెవిన్యూ, జలవనరుల శాఖలకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించాలి. స్థానికంగా ప్రజలు తాగునీటికి వినియోగించే చెరువులు, చేతి పంపులు, బావులు, బోర్ల నీటిలో టీడీఎస్, పీహెచ్‌ను నెలకోసారి పరీక్షించాలి. రసాయనాల గాఢత, హానికర మూలకాల స్థాయుల వివరాల్ని ప్రజలకు తెలిపే ఏర్పాట్లుండాలి.ఫలితాలనుబట్టి సంబంధిత నీటిని వినియోగించ వచ్చో లేదో తెలపాలి. సీసం, పాదరసం, ఆర్సెనిక్, ఫ్లోరైడ్ మూలకాలు అధికంగా ఉంటే ఆ నీటి వాడకాన్ని నిషేధించాలి. స్థానిక సంస్థలు సరఫరా చేసే తాగునీటి నాణ్యత బీఐఎస్ ప్రమాణాల మేరకు ఉండే ప్రాంతాల్లో శుద్ధజలం పేరిట జరిగే వ్యాపారాన్ని నిషేధించాలి!

**తాగేది... శుద్ధ జలమేనా?**

తాగే నీటిలో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, మాంగనీస్ తదితర సూక్ష్మ ధాతువులు నిర్దేశిత మోతాదులో ఉండాలి. ఇవి ఆహారంతోపాటు నీటి ద్వారా కూడా శరీరానికి అందుతాయి. ఏది ఎక్కువైనా రోగాల ముప్పు తప్పదు. తాగునీటిలో మొత్తం కరిగిన లవణాల సాంద్రత(టీడీఎస్) లీటరుకు 300 నుంచి 500 మి.గ్రా., ఉదజని పీహెచ్ ఏడు శాతం ఉండాలి. అయితే ఆర్ఓ పద్ధతిలో అతి సూక్ష్మయంత్రాలతో నీటిని శుద్ధి చేసినప్పుడు మలినాలు, సూక్ష్మజీవులతోపాటు ఉపయుక్తమైన ఖనిజాలూ పోతున్నాయి. టీడీఎస్ 100 లోపే ఉంటోంది. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎన్ఐఆర్డీ) నిర్వహించిన అధ్యయనం సైతం ఇదే విషయాన్ని తెలిపింది. దేశవ్యాప్తంగా కొన్ని నీటి శుద్ధి కేంద్రాల్లో సేకరించిన నమూనాల్లో కాల్షియం, మెగ్నీషియం స్థాయులు బాగా తక్కువగా ఉన్నట్లు గుర్తించింది. శుద్ధిచేసిన నీటిని రోజుల తరబడి నిల్వఉంచుతున్నందువల్ల అవికలుషితమవుతున్నాయి. అంతేకాకుండా అపరిశుభ్ర వాతావరణం, డబ్బాలు, నిల్వ ట్యాంకుల అపరిశుభ్రత కారణంగా అనేక ప్లాంట్లలో ప్రమాదకరమైన సూక్ష్మజీవులు బయటపడ్డాయి. ఆర్ఓ ప్రక్రియలో అనుసరించే కొన్ని పద్ధతుల వల్ల దీర్ఘకాలంలో వివిధ శరీర భాగాలపై ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎప్పుడో హెచ్చరించింది.

**భూగర్భ జలాలు విషపూరితం..**

భూగర్భజలాల కాలుష్యం గురించి పార్లమెంట్‌లో కేంద్రం చెప్పిన విషయాలు షాక్‌కు గురిచేస్తున్నాయి. ఈ జలాల నాణ్యత క్షీణిస్తోందని రాజ్యసభలో కేంద్రం అంగీకరించింది. గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం మనం తాగుతున్న నీరు విషపూరితమని, దాదాపు అన్ని రాష్ట్రాల్లోని చాలా జిల్లాల్లో భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలున్నాయని వెల్లడవుతోంది. ఆర్సెనిక్, ఐరన్, కాడ్మియం, క్రోమియం, యురేనియం మోతాదులను మించి ఉన్నాయి. జలశక్తి మంత్రిత్వశాఖ ప్రకారం.. దేశంలో 80 శాతంమంది భూమి నుంచే నీటిని సేకరిస్తున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత మోతాదు కంటే అధికంగా ఉంటే.. ఆ నీరు విషపూరితమేనని మంత్రిత్వ శాఖ దస్త్రాలు చెప్తున్నాయి. తాగునీటి వనరులు కలుషితమవుతున్న నివాస ప్రాంతాల సంఖ్యను కూడా కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. ఫ్లోరైడ్(671), ఆర్సెనిక్(814), ఐరన్(14,079), సాలినిట ీ(9,930), నైట్రేట్(517), ఇతర భారలోహాలు (111)తో ఆయా ప్రాంతాల్లో నీటివనరులు కాలుష్యమయంగా మారాయి. ఈ విషయంలో నగరాల్లో కంటే గ్రామాల్లోనే పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నీటిలోని మలినాలను తొలగించే వ్యవస్థ లేకపోవడంతో వారు ఆ కలుషిత నీటిని తాగాల్సివస్తోంది. ప్రభుత్వం చెబుతున్న దానిక ప్రకారం మామూలుగా ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకు కనీసం రెండు లీటర్ల నీరు తాగాలి. ప్రస్తుత గణాంకాలను బట్టి రోజుకు రెండు లీటర్లు తాగితే.. కొంత మొత్తంలో విషపూరిత పదార్థాలు లోపలికి వెళ్తున్నట్టే.

**అనారోగ్యానికి దగ్గరయినట్లే..!**

ఆర్సెనిక్... చర్మ వ్యాధులు, క్యాన్సర్. ఐరన్... నాడీ వ్యవస్థపై ప్రభావం(అల్జీమర్స్, పార్కిన్సన్స్) లెడ్... నాడీ వ్యవస్థపై ప్రభావం కాడ్మియం... కిడ్నీ సంబంధిత వ్యాధులు యురేనియం...కిడ్నీ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ క్రోమియం... చిన్నపేగులో కణుతులు వచ్చే ప్రమాదం

**ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి..?**

నీరు.. రాష్ట్రాల పరిధిలోని అంశమని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. పరిశుభ్రమైన తాగునీటిని అందించడం రాష్ట్రాల బాధ్యత. అయితే ఈ విషయంలో కేంద్రం కూడా కొన్ని పథకాలు అమలు చేస్తోంది. 2019లో తీసుకువచ్చిన జల్‌జీవన్ మిషన్ కింద 2024 నాటికి ప్రతిగ్రామంలో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు లోక్‌సభలో సమాధానం చెప్పింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న 19.15 కోట్ల గ్రామీణ కుటుంబాలు ఉండగా.. ఈ పథకం కింద 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీరు అందుతోందని చెప్పింది. అలాగే 2021లో ప్రారంభించిన అమృత్ 2.0 కింద 2026 నాటికి అన్ని నగరాల్లో కుళాయి నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## సంక్షేమ పథకాల అమలు సీఎం జగన్ కే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో కొనసాగుతున్న పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబటి మురళి కృష్ణ ప్రచారానికి అపూర్వ స్పందన దక్కింది. ప్రచార కార్యక్రమం. ఈ సందర్భంగా పలువురు మహిళలు అభిమానులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చేబ్రోలు గ్రామం మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వారి బాధలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంట స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వాలంటరీలపై కూటమి విష ప్రచారం చేసింది - ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్ : వాలంటరీలపై విష ప్రచారం చేసిన కూటమి ఇప్పుడు జీతం రూ. 10,000 ఉంటు ప్రజల్ని మోసం చేయడానికి సిద్ధమయ్యారని వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక కాకుమాను వారి వీధిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు వాలంటరీ వ్యవస్థ పై తీవ్ర విమర్శలు చేశారని అన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ఓటర్లను మభ్యపెట్టడానికి సిద్ధమయ్యారని అన్నారు. కోట మీ అభ్యర్థులు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడ జరుగుతుందని జోష్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన సంసిద్ధం బస్సు యాత్ర సక్సెస్ ఫుల్ నడిచిందని అన్నారు. పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఎంపీ నియోజకవర్గం లలో వైసీపీ అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎన్నికలకే పరిమితం అయ్యారని అన్నారు. కూటమిలో సీట్లు సంపాదించుకున్న రాష్ట్రవ్యాప్తంగా ఫోకస్ చేయలేకపోతున్నాడని అన్నారు. కనీసం పిఠాపురం లోనైనా గెలవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. త్వరలోనే వైసిపి మేనిఫెస్టో కూడా ప్రజల ముందుకు తీసుకొని వస్తామన్నారు. అన్ని వర్గాల వారికి ,కులాల వారికి బడుగు,బలహీన వర్గాల వారికి న్యాయం అందలి అంటే వైసిపి విజయం సాధించాలనీ అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో తేదేపాకు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 26 వ వార్డులో పర్యటిస్తూ తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మహిళలకు, యువతకు మరియు ప్రజలకు తెలియజేస్తూ, వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఈ సందర్భంగా పలువురు ప్రజలు సొంత ఇల్లు, రెండు కరెంటు మీటర్లు ఉన్నాయని తీసేసిన పెన్షన్లను మరల ఇప్పించాలని కోరారు. మున్సిపాలిటీ కులాయిలు ఏర్పాటు చేయాలని, ఉన్న కుళాయిలు సరిగా పనిచేయడం లేదని, నీళు సరిగా రావడం లేదని త్వరగా మా సమస్యను పరిష్కరించాలని కోరారు.అప్పులు చేసి పిల్లల్ని చదివించుకున్నాము కానీ పక్క రాష్ట్రాలకు వెళ్లి చిన్న వేతనాలకు ఉద్యోగం చేయాల్సి వస్తుందిదని



మన రాష్ట్రంలోనే కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.నా పేరు మీద సెంటు భూమి కూడా లేదు కానీ నాకు ఐదు సెంట్లు భూమి ఉందని పెన్షన్ తీసేసారు. నాకు వెనుక ముందు ఎవరూ లేరు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నాను దయచేసి పెన్షన్ ఇప్పించండని ఆవేదన వ్యక్తం చేశారు.టిట్కో ఇళ్ళకు సంబంధించి కొంత అమౌంట్ కట్టి ఉన్నామని కానీ ఇప్పుడు లిస్టులో మీ పేరు లేదని చెప్తున్నారు దయచేసి మా ఇళ్లను మాకు ఇప్పించాలని కోరారు.మున్సిపల్ పరిధిలో సైడ్ డ్రైన్లు సరిగా లేక మురుగు నీరు రోడ్డు మీదకి వస్తుందని, రోడ్డుమీద నడవడానికి మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని త్వరగా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మా సమస్యలను మీరే పరిష్కరించాలని నరేంద్ర కుమార్ గారిని కోరారు.అధికారంలోకి రాగానే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని వార్డులోని ప్రజలకు నరేంద్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మరియు 26 వార్డుల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వైసీపీని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: వైసీపీని ఓడిద్దాం... అమరావతిని నిర్మిద్దాం... మాలలకు మేలు చేసింది... తెలుగుదేశం ప్రభుత్వమే... మాల ల పంతం ఒక్కటే... జగన్ అంతం అంటూ మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ ప్రజా వేదిక నందు గుంటూరు ఆశీర్వాదం, ఏకుల రాజశేఖర్,పురం సుందర్ రావు, దారా ముసలయ్య, కోట బండి మస్తాన్ రావు, కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన మాలల నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంకు ముఖ్యఅతిథిగా నియోజక వర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గొల్ల అరుణ్ కుమార్,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు, కాపునాడు జాతీ య అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం ఈ సమావేశానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. తొలుత అం బేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి "కన్నా" మాట్లాడు తూ... గత ఐదు ఏళ్లుగా చూస్తున్నాం... జగన్ పాలనలో దళితులకు ఒరిగింది ఏమీ లేదు... నా ఎస్సీ లు, నా ఎస్టీలు అని అందరినీ మోసం చేసిన ఘనత అది ఒక్క జగన్ కే చెందుతుందని "కన్నా" పేర్కొన్నారు. దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... జగన్ రెడ్డి పాలన లో దళిత బహుజను లకు తీరని ద్రోహం. సంక్షేమ పథకాలు పొందటం ప్రజల హక్కు జగన్ వేసే బిక్ష కాదు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును విదేశీ విద్యకి తొలగించి నీ పేరు పెట్టుకుంటావా జగన్... చెత్త పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. 27 పథకాలు రద్దుచేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించిన జగన్ రెడ్డికి ఓటు అడిగే హక్కు కూడా లేదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ రెడ్డి పాలనకి స్వస్తి పలికి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుని సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందాం.. అభివృద్ధిని సాధించుకుందాం.. తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా నన్ను, పార్లమెంట్ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలుకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తోటి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ దళిత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయం నూతన ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారిగా శ్రీ వి.వి.యస్.కె ప్రసాదు

పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన నూతన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిగా శ్రీ వి.వి.యస్.కె ప్రసాదు శనివారము ఉదయం శ్రీ డి. శ్రీరామ వరప్రసాదరావు నుండి పరిపాలనాపరమ్మైన బాధ్యతలు స్వీకరించినారు. శ్రీయుత కమీషనరు వారి ఉత్తర్వులు ననుసరించి కమీషనరు వారి కార్యాలయ విజిలెన్స్ అధికారిగా పనిచేయుచున్న శ్రీ వి.వి. యస్.కె ప్రసాదు పూర్తి స్థాయి ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టినారు. నూతన కార్యనిర్వహణాధికారి వారికి ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకు లు, అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనము చేసినారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యా ర్థము మరింత సౌకర్యవంతమ్మైన వసతులు / ఏర్పాట్లు చేయుటకు తగు చర్యలు తీసుకొనగలనని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి వి.వి.యస్.కె. ప్రసాదు తెలిపారు.



# ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



తెనాలి,మేజర్ న్యూస్: స్థానిక చెంచుపేటలోని చైతన్య స్కూల్ వద్ద ఐఎన్టిఎస్ఓ నందు ప్రతిభ కనపరచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్,మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమానికి మండల విద్యా శాఖాధికారి లక్ష్మీనారాయణ,వి కార్డియాక్ హాస్పిటల్ ఎండి కొత్తమాస్ శ్యామ్ ప్రసాద్,చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ కె.మాధురి ముఖ్యఅతిథిలుగా పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు.10వ తరగతి లెక్కలు సబ్జెక్ట్ లో ఐఎన్టిఎస్ఓ టెస్ట్ నందు ప్రతిభ కనపరచిన పల్లికొండ ఆనంద్ కుమార్ కు గోల్డ్ మెడల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ గత 16 ఏళ్ల నుంచి చైతన్య విద్యార్థులు ప్రతిభ కనపరచడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో టీబీ యూనిట్ సూపర్వైజర్ పల్లికొండ రవికుమార్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎపి మోడల్ స్కూల్ అండ్ కాలేజీ విద్యార్థుల విజయం

నరసరావుపేట మేజర్ న్యూస్ : రొంపిచర్ల మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఎపి మోడల్ స్కూల్ అండ్ కాలేజీ ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొద్ది రోజుల క్రితం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 80.41శాతం, మొదటి సంవత్సరంలో 63 శాతం ఉత్తీర్ణత సాధించినారని అన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ లో ఎంపిసిలో గోపు శివకోటేశ్వరమ్మ 470 మార్కులకు గాను 455 మార్కులు,బైపిసిలో మాచర్ల హరిత 440 మార్కులకు గాను 411 మార్కులు, సిఇసిలో ఓర్సు శివకుమార్ 500 మార్కులకు గాను 454 మార్కులు సాధించారని అన్నారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ విభాగంలో ఎంపిసిలో గోపు అమృతవర్షిణి 1000 మార్కులకు గాను 970మార్కులు, బైపిసిలో నందిగం ఝాన్సీరాణి 1000మార్కులకు గాను 938మార్కులు, సిఇసిలో మండవ సామ్రాజ్యం 1000మార్కులకు గాను 890 మార్కులు, ఎంఇసిలో గోగుల శ్రీలేఖ 1000మార్కులకు గాను 525 మార్కులు సాధించారని అన్నారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

# ఒకేషనల్ ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య కళాశాల ఉత్తమ ఫలితాలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఫలితాల్లో పట్టణానికి చెందిన ఆదిత్య ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్ యనమదల వెంకట్రామయ్య మాట్లాడుతూ శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు పట్టణంలోని అన్ని గ్రూపుల్లో టౌన్ ఫస్ట్ గా నిలిచి ప్రభంజనం సృష్టించారన్నారు. ఒకేషనల్ ఇంటర్ ప్రథమ సంవత్సరం లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ అండ్ డైరింగ్ (ఎల్ఎం అండ్ డి) కోర్సులో పల్నాడు నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 475 మార్కుల తో పల్నాడు జిల్లాలో మొదటి ర్యాంకుతో బండారు రూతు గ్రేస్ నూతన చరిత్ర సృష్టించిందన్నారు. అలాగే ఇదే ఎల్ఎం అండ్ డి కోర్సులో జె భువనశ్రీ 464 మార్కులు, బి నాని 449 మార్కులు సాధించారు. అలాగే ఎం ఎల్ టి విభాగంలో కోట వంశీ 440 మార్కులు సాధించారు. ఎంపిహె చ్ డబ్ల్యూ (ఎఫ్) విభాగంలో వాడపల్లి స్వాతి 440 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచారు. ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సూరె కొండలు, పెద్దారపు సీతయ్య, నక్కా లక్ష్మయ్య, అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ ల రిజర్వేషన్ల పితామహుడు "బిందేశ్వరి ప్రసాద్ మండల్"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: బీసీ ల రిజర్వేషన్ల పితామహుడు "బిందేశ్వరి ప్రసాద్ మండల్" బీసీ సంఘాల నాయకులు అన్నారు. శనివారం సత్తెనపల్లి పట్టణంలోని ఎన్.జి.ఓ సెంటర్ లో బొంత సాంబశివరావు ఆధ్వర్యంలో బిందెశ్వరి ప్రసాద్ మండల్ 43 వ వర్ద%శీ%తి సందర్భంగా బి.పి మండల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ... దేశ స్వతంత్ర చరిత్రలో బీసీ ల బ్రతుకుల్లో నిజమైన వెలుగులు నింపిన కార్య దర్శకుడు బిందెశ్వరి ప్రసాద్ మండల్ అని కొనియాడారు. భారతదేశ పార్లమెంటు సభ్యుడు, సంఘ సంస్కర్త రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్ కు చైర్మన్ గా వ్యవహరించాడన్నారు. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్ర%శీ%గా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, గుంటూరు గోవిందు,, కంటు వెంకట రామయ్య, బి.కమలాకర్, కుమ్మరి దస్తగిరి, వరికల్లు రామయ్య, గొట్టం వెంకటేష్ , బాపట్ల అంకమ్మ రావు, సాకి శ్రీనివా సరావు, పిక్కల రత్తయ్య, కె.ప్రసాద్, పల్లపు ధర్మారావు పాల్గొన్నారు.

# తెదేపాలోకి సుద్దపల్లి నాగరాజు



తెనాలి,మేజర్ న్యూస్:వైఎస్సార్సీపీ నాయకులు సుద్దపల్లి నాగరాజు పార్టీని వీడి శుక్రవారం సాయంత్రం చంద్రబాబు సమక్షంలోతెలుగుదేశం పార్టీలో చేరారు. దీనితో తెనాలి ప్రాంతానికి భారీ షాక్ తగిలిన ట్టుఅయింది. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరులో చంద్రబాబు నిర్వ హించిన ప్రజా గళం సభలో తెదేపాలో చేరారు. టీడీపీ అధి నేత చంద్రబాబు ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదుగులకు వైసీపీలో సముచిత స్థానం కల్పించడం లేదన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్నామని ఎలాం టి అభివృద్ధికి నోచుకోలేకపోగా సరైన స్థానాన్ని కల్పించడంలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు రావాలని రాబోయే ఎన్నికల్లో తెదేపాని గెలిపించకపోతే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెత్తందారీ వ్యవస్థ పని చేస్తుందన్నారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఎలాంటి కార్యాచరణ తీసుకున్న కట్టుబడి పని చేస్తామని, అదేవిధంగా తెనాలిలో నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో పార్టీ గెలుపుకు కృషి చేస్తూ పార్టీని బలోపితం చేస్తామని తెలిపారు.

# సొంత పార్టీలో నమ్మని నేతను ప్రజలు నమ్ముతారా?: జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్: భవిష్యత్‌పై సొంతపార్టీలో నమ్మకం కలిగించలేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని 5కోట్లమంది ప్రజలు ఎలా విశ్వసిస్తారో చెప్పాలని ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు. నమ్మి ఓటేసిన ప్రజలతో పాటు, వెంట నడిచిన వారం దర్నీ నిలువునా ముంచబట్టే ఎవరూ వైకాపాలో ఇమడలేక బయటమార్గాల కోసం ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు జీవీ. శనివారం కూడా వినుకొండ తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగాయి. వినుకొండ ఒకటో వార్డు వెన్నపూస కాలనీకి చెందిన 20 వైసీపీ కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరాయి. ఎన్నికల ప్రచారంలో ఉన్న జీవీ ఆంజనేయులు సమక్షంలోనే వారంతా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం మాట్లాడిన జీవీ ప్రస్తుతం చేరికల్లో ఎవర్నీ తెలుగుదేశం పిలిస్తే రావడం లేదని, వారంతట వారే జగన్‌కు గత ఎన్నికల్లో ఎందుకు మద్దతిచ్చామా అన్న పశ్చాత్తాపంతోనే పసుపుకండువాలు కప్పుకుంటున్నారన్నారు. మరీ ముఖ్యంగా గడిచిన అయిదేళ్లలో పల్లెల అభివృద్ధికి వైకాపా పూర్తి గా గాలికి వదిలేసిందని, పంచాయతీలకు చెందిన వేల కోట్ల రూపాయల నిధుల మళ్లింపులతో కనీస అవసరాలకు కూడా ఇబ్బందిపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన చిన్నచిన్న హామీలు కూడా నెరవేర్చలేక, వైకాపా తరపున ఓట్లడగ దానికి మొహం చెల్లక క్షేత్రస్థాయి నేతలంతా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని జీవీ ఆంజనేయులు అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి



రెంటచింతల మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రజలు శాంతియుతంగా సజావుగా నిర్వహించుకోవాలి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రెంటచింతల మండలం లోని తుమ్రుకోటలో శనివారం నాడు ప్రజలతో,ఓటర్లతో మమేకమై మాట్లాడారు మండలంలో ప్రజలు, ఓటర్లు వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించినా, సమాజంలో ఉద్రిక్తతలను రేకెత్తించేలా ప్రవర్తించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ నారాయణ రెడ్డి హెచ్చరించారు, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసిన ప్రతిసారీ వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కెవి నారాయణ రెడ్డి తెలిపారు.

# వెలివాడల అంబేద్కర్ జయంతులు నిర్వహించాలి



తెనాలి,మేజర్ న్యూస్: అంబేద్కర్ జయంతిని వెలివాడల ఘనంగా నిర్వహించాలని అంబేద్కరిస్టు, ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపి రాష్ట్ర కార్యదర్శి యంద్రపాటి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ రీడింగ్ కాన్ఫిరెన్స్ హాల్ లో శనివారం ఆయన మాట్లాడారు. భారతదేశంలో అణగారిన పేద వర్గాల కోసం కృషిచేసి జీవితాన్ని త్యాగం చేసి ప్రపంచ జ్ఞానాన్ని రంగరించుకుని భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి, ప్రజలకు స్వేచ్ఛను సమానత్వాన్ని సౌభ్రాతృత్వాన్ని సామాజిక న్యాయాన్ని మానవ హక్కులను ప్రజాస్వామ్యానికి ఆయుధమైన ఓటు హక్కును భారతదేశ ప్రజలకు అందించినటువంటి మానవతావాది,సామాజిక తత్వవేత్త, నవబుద్ధుడు, నవ భారత రాజ్యాంగ నిర్మాత శిల్పి,బోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. గ్రామాల్లోని పట్టణాల్లోని నగరాల్లోని అంబేద్కర్ యువజన సంఘాలు అన్నీ అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులు ఇస్తూ "అంబేద్కర్ అవగాహనా జ్ఞాన సభలు" నిర్వహించి యువత విద్యలో మానసిక శారీరక ఉల్లాసానికి నైతిక జీవన విధానానికి దేశ అభివృద్ధికి అభ్యున్నతికి తోడ్పడేలా ఉన్నతశ్రేణి మేధావి వర్గం ఆయా ప్రాంతాలలో కృషి చేయాలని కోరారు.

# జోరుగా ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం



పెదకాకాని మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ధూళిపాల నరేంద్ర కుమార్ ప్రతాకాని మండలంలో శనివారం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు వెనిగండ్ల పంచాయతీ కార్యాలయం నుండి ప్రారంభించిన ఎన్నికల ప్రచారం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగింది తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రకటించిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మహిళలకు, యువతకు మరియు ప్రజలకు తెలియజేస్తూ, వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు సొంత ఇల్లు, రెండు కరెంటు మీటర్లు ఉన్నాయని తీసేసిన పెన్షన్లను మరల ఇప్పించాలని మా గ్రామంలో నీళ్లు సరిగా రావడం లేదని త్వరగా మా సమస్యను పరిష్కరించాలని అప్పులు చేసి పిల్లల్ని చదివించుకున్నాము కానీ పక్క రాష్ట్రాలకు వెళ్లి చిన్న వేతనాలకు ఉద్యోగం చేయాల్సి వస్తుందిదని మన రాష్ట్రంలోనే కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రేషన్ కార్డు సచివాలయంలో చాలాసార్లు అప్లై చేశామని ఇంతవరకు రేషన్ కార్డు రాలేదు కొత్త రేషన్ కార్డులు ఇప్పించాలని సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి లోన్లు మంజూరు సైడ్ డ్రైన్లు సరిగా లేక మురుగు నీరు రోడ్డు మీదకి వస్తుందని, రోడ్డుమీద నడవడానికి మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని త్వరగా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.

# టిడిపిని వీడి వైసీపీలో చేరిక



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం 28వ వార్డుకు చెందిన షేక్ ఖాసిం ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వారు టిడిపి పార్టీనీ వీడి శనివారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మస్తాన్, తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యరపతినేని జన్మదిన వేడుకలు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు మరియు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు,వారు మాట్లాడుతూ పల్నాడు పులి మంచికల్లు శ్రీనన్న రానున్న ఎన్నికల్లో గురజాల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చపారపు అబిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, నారాయణపురం శ్రీనివాసరావు, కాయితి రవి కృష్ణారెడ్డి, తుమ్మా జోజి రెడ్డి, షేక్ బుజ్జి, మరసు శ్రీను, మామిడి సామెల్, థామస్, దానయ్య, జకరయ్య, ఓరుగంటి ఇన్నారెడ్డి, బోయిన మల్లయ్య, అప్పయ్య, సిద్దయ్య, చవల చిన్ని, గొంటు రవి కిరణ్ రెడ్డి, శౌరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీల అభివృద్ధి కోసమే కేటాయిస్తాం: జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల మేజర్ న్యూస్: టిడిపి అధికారంలోకి వస్తే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీల సంక్షేమం అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడు తూ పలనాటి బ్రహ్మనాయుడు విజయం వెనక కన్నమదాసు ఎలానో నా యొక్క విజయం వెనక ఎస్సీలు ఉన్నారని అన్నారు.వైసీపీ ప్రభుత్వం మాదిరిగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదన్నారు. అవకాశాన్ని బట్టి దళితులకు మాచర్ల యార్డ్ చైర్మన్ గాని మున్సిపా లిటీ చైర్మన్ పదవిని గాని ఇస్తామన్నారు.పదవులు పొందిన వారికి మంచి సలహా ఇవ్వటం తప్పనించి వారి విధుల్లో గాని అధికారంలో గాని జోక్యం చేసుకోకుండా వారి గౌరవాన్ని కాపాడుతామ న్నారు. ఎస్సీల అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించింది తెలుగుదేశం పార్టీ నే అని అన్నారు. టిడిపి హయాంలో ఎస్సీల సంక్షేమం అభివృద్ధి కోసం 26 పథకాలు ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వం ఆ పథకాలను పూర్తిగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన అనేకమందిని వైసీపీ ప్రభుత్వం పొట్టన పెట్టుకుం దని అన్నారు.కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్ ను అవమానించి అక్రమ కేసులు బనాయించి వైసీపీ ప్రభుత్వం ఆయన మృతికి కారణమైందని అన్నారు.ఎస్సీలకు మాచర్ల నియోజకవర్గంలో పదవులు అయితే ఇచ్చారు కానీ అధికారం మాత్రం వాళ్ల వద్దే పెట్టుకొని పెత్తనం చేస్తున్నారని విమర్శించారు.

**టిడిపి అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తాం:ఎంపీ లావు**

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపడతామని ఎన్ డి ఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశానికి ఎంపీ కృష్ణదేవరాయలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరితగతిన కుల గణన చేసి ఎస్సీ వర్గీకరణ అమలులోకి తెస్తామన్నారు. ఇదే సందర్భంలో ఎస్సీ వర్గీకరణలో మాలలు మాదిగలకు ఇబ్బందులు లేకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ పై మొట్టమొదటిసారిగా మాట్లాడింది తెలుగుదేశం పార్టీ అని ఆయన చెప్పారు. నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ప్రతి మండలంలో ఎస్సీ మాదిగ ఎస్సీ మాలలకు ప్రత్యేక కమ్యూనిటీ భవనాలను నిర్మించేందుకు తన సొంత నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎస్సీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి మండల కేంద్రంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎస్సీలు ముఖ్యంగా కోరుకుంటుంది అధికారం,నిధులు, గౌరవం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి కేటాయించిన నిధులను వారికి ఖర్చు చేస్తామని గౌరవంతో కూడిన అధికారాన్ని అందిస్తామన్నారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో కుర్రి శివారెడ్డి,ధారు నాయక్, యాగంటి మల్లికార్జునరావు, విద్యాధరణి మురళి,ఎనుముల కేశవరెడ్డి, లెనిన్ బాబు,గుమ్మడి నాసరయ్య,మేకల దాసు,సాతులూరి కుమార్,మామిడి రవి,పేరువాల పుల్లారావు, మాచర్ల వాసు, కంభంపాటి బాబు, దేగల యాకోబు, మాచర్ల మధార్, ఏరువ సామ్రాజ్యం, కుక్కమూడి ప్రసాద్,వంగేవరపు కోటేశ్వరరావు, సాతులూరి కృష్ణ, బొల్లెద్దుల ప్రకాష్, మాచర్ల బాబు, కొమ్ము సంతోష్ కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న శ్యామ్ సాగర్




తెనాలి,మేజర్ న్యూస్: జర్నలిజంలో ప్రతిష్టాత్మకం గా విశిష్ట సేవలు అందించిన జర్నలిస్ట్ అంబటి శ్యామ్ సాగర్ ఎంతైనా అభినందనీయులని, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ అన్నారు. శనివారం, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, అంబేద్కర్ రీడింగ్ కాన్ఫరెన్స్ హాల్లో టాలెంట్ ఎక్స్ప్రెస్, టివి 7ఇండియా న్యూస్, అధినేతల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఎక్సలెన్సీ , అవార్డు అందజే శారు. శాలువా నిలువెత్తు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ, జర్నలిస్టుల వృత్తి సాహసం తో కూడుకున్నదని, ఎంతో కష్టపడితే కానీ ఈ స్థాయికి చేరి అవార్డు అందుకోవటం జరగదని, శ్యామ్ సాగర్ను అభినందించారు. టాలెంట్ ఎక్స్ప్రెస్ అధినేత, కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ, ప్రతి ఏటా ఈ అవార్డును అర్హత కలిగిన వారికి అందజేస్తున్నామని, అంబేద్కర్ పేరుతో అవార్డును అందజేయడం, ఆ మహనీయుడి, త్యాగాలను జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. అంబేద్కరైట్ ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి యండ్రపాటి అశోక్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ త్యాగనిరతిని గుర్తుంచుకొని అవా ర్డులు ప్రకటించి అందజేయడం ,తెనాలి జర్నలిస్టులు నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమం అని అన్నారు. సమాజసేవలో తమదైన ముద్రవేసుకున్న జర్నలిస్టులకు అవార్డులను ప్రదానం చేయడం ముదావహమన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు ఎస్ గురుబ్రహ్మం, కనపర్తి డేవిడ్, బాబురావు, పుల్ల పున్నయ్య, శేఖర్, ఉన్నం భూషణం, మేకల సుబ్బారావు, గుమ్మడి ప్రకాష్ రావు, ఎన్ జె శామ్యూల్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఆర్కా విద్యా సంస్థల విద్యార్థుల విజయ భేరి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము కూడ అత్యున్నత స్థాయి ఫలితాలను కనబరిచారు. జూనియర్ ఎన్టీఆర్ ఎంపీసీ గ్రూపులో డి సాయి సుమన్వి అనే విద్యార్థిని 464/470 మార్కులు సాధించగా మరో 10మం దికి పైగా విద్యా ర్థులు 460 మార్కులు, 47 మంది విద్యార్థులు 450 మార్కులు, పైబడి 127 మంది విద్యార్థులు 400 మార్కులు సాధించారు. అదేవిధంగా బైపీసీ గ్రూపులో కూడా డి.అ క్షయ రెడ్డి అనే విద్యార్థిని 432/440 మార్కులు సాధించగా మరో 8మం ది విద్యార్థులు 425 మార్కులుకు పైబడి సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ గ్రూపులలో ,మద్దూరి యశ్విత అనే విద్యార్థిని 987/1000 మార్కులు తోపాటు మరో 14 మంది 975 మార్కులకు పైబడి, 87 మంది విద్యార్థులు 950 మార్కులకు పైబడి సాధించారు అదేవిధంగా బైపీసీ విభాగంలో ఆర్. శామ్యూల్ అనే విద్యార్థి 983/1000 మార్కులు తోపాటు 12 మంది విద్యార్థులు 975 మార్కులకు పైబడి 28 మంది విద్యార్థులు 950 మార్కులు పైబడి సాధించారు. ఈ సందర్భంగా కాలేజీ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో డైరెక్టర్స్ అనిల్ కుమార్.వి. వాసుబాబు. పి. డీన్ శ్రీనివాసు. సమావేశంలో పాల్గొని మొదటి సంవత్సర ఫలితాలలో 98.4% శాతం ఉత్తీర్ణత మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో 99.2% శాతం ఉత్తీర్ణత సాధించాము అని తెలియజేస్తూ విద్యార్థిని, విద్యార్థులకు, తల్లి దండ్రులకు మరియు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

# నరసరావుపేటలో టిడిపి లోకి భారీ చేరికలు



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట నియోజకవర్గం లో వైసీపీ నుంచి టిడిపిలోకి దాదాపు 1000 మంది చేరినట్లు తెలుగుదేశం నాయకులు తెలిపారు. కపిలవాయి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వైశ్య కమ్యూనిటీ నుంచి కొంతమంది, మునీరు ఆధ్వర్యంలో ముస్లింలు అధిక సంఖ్యలో టిడిపిలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అరవింద బాబు సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. శనివారం పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల వద్ద నుంచి జమిందర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైసీపీ విధానాలు నచ్చక , గౌరవం కోసం తెలుగుదేశం పార్టీలో చేరారని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీళ్ళందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అరాచకాలకు బలైన బాధితులు తెలుగుదేశం పార్టీ వైపు నడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లపాడు రాము, సింహాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార రథం, ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మంచికల్లులో ఈనెల 10న టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు సంబంధించిన ప్రచార వాహనాన్ని ఎల్ ఈ డి స్క్రీన్ ను ధ్వంసం చేసిన ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కేవీ నారాయణరెడ్డి తెలిపారు, వ్యాన్ డ్రైవర్ కొండానాయక్ ఫిర్యాదు మేరకు గొంగటి.అంజిరెడ్డి, అంజిబాబు, డి.ఆంజనేయులపై కేసు నమోదు చేశామన్నారు.కాగా శుక్రవారం రాత్రి తుమ్రుకోటలో జరిగిన ఘటనకు సంబంధించి ఇరు వర్గాలకు చెందిన 12 మందిపై కేసు. నమోదు చేశామని ఎస్.ఐ ఎస్.వి నారాయణ రెడ్డి తెలి పారు.వారిలో గోరేబూడి పైడా, కుత్బుద్దీన్ ప్రత్యర్థి వర్గా నికి చెందిన షేక్ జానీ బాషా షేక్ బాషలతో పాటు మరి కొంత మంది పై కేసు నమోదు చేశామన్నారు.

# 16 నుండి సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని 19వ వార్డు లో వేంచేసి యున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 16వ తేదీ నుండి 19వ తేది వరకు జరుగనున్నాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు రెబ్బలపల్లి భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ తేదీ రాత్రి 8గం.లకు అంకురార్పణ కార్యక్రమం, 17వ తేదీ ఉదయం 11గం.లకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం , మధ్యాహ్నం 12గం.లకు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అలాగే 18వ తేదీ రాత్రి 8గం.లకు దొంగల దోపు ఉత్సవం , 19వ తేదీ ఉదయం 10గం.లకు స్వామి వారి వసంత ఉత్సవం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## జోరుగా తెల్లరాయి అక్రమ రవాణా



నూజండ్ల మేజర్ న్యూస్: మండలంలో తెల్లరాయి అక్రమ క్వారీయింగ్, రవాణా జోరుగా సాగుతోంది. ప్రతిరోజూ టన్నులు కొద్దీ తెల్లరాయి తరలిపోతోంది.పల్నాడు జిల్లా ఎల్లలుదాటి కర్నూలు జిల్లాకు అక్రమంగా చేరుతోంది. మండలంలోని అయినవోలు, కంభంపాడు రెవిన్యూ పరిధిలో కొందరు అధికారుల అండదండలతో ఈ వ్యవహారాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నారు. ప్రభుత్వానికి రాయల్టీ, ఇతరత్రా రూపాల్లో రావాల్సిన ఆదాయానికి భారీగాగండికొడుతున్నారు. కొందరు నామమాత్రంగా కొంత భూమిని లీజుకు తీసుకొని దాని పేరుతో అంతకు రెండింతలు కొల్లగొడుతున్నారు. అంత జరుగుతున్నా అధికారులు ఆవైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీ మొత్తంలో ముడుపులు ముట్టడమే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## టీడీపీలోకి "అప్పిశెట్టి"



నూజండ్ల మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల మండలంలోని అయినవోలు గ్రామంలో వైసీపీ పార్టీ నుంచి టిడిపి పార్టీలోకి 20 కుటుంబాలు చేరటం జరిగింది. అయితే ఈ సందర్భంగా వైసీపీ పార్టీకి చరమ గీతం పాడాలని అప్పిశెట్టి శ్రీనివాసరావు సొసైటీ నెంబర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు మరియు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనసేన పార్టీ నాయకుడు కొంజేటి నాగ శీను (రాయల్) మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా డిఎల్డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, రావుల బుజ్జి, రేవిళ్ళ బుల్లయ్య నాయుడు, రాగాల గాలయ్య, గురవరెడ్డి, కొమిరిశెట్టి వెంకటేశ్వర్లు, కొమిరిశెట్టి కోటయ్య, కొమిరిశెట్టి రామయ్య, కొమిరిశెట్టి లింగయ్య, శ్రీకాంత్, అప్పన్న, బ్రహ్మయ్య, సుబ్బయ్య,పాల్గొనడం జరిగింది.

## వైసీపీ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



తాడికొండ మేజర్ న్యూస్ : తాడికొండ గ్రామ 5 వార్డ్ మాజీ మెంబర్ మరియు పూర్వపు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మసీద్ జలీల్ కొడుకు షేక్ సలీం శనివారం తాడికొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చిలకా విజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే మైనార్టీలకు న్యాయం చేస్తుందని షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో అధికారంలోకి రావడం గ్యారెంటీ అని షేక్ సలీం తెలిపారు. నియోజకవర్గంలో చిలకా విజయ్ కుమార్ విజయానికి కృషి చేయడంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ముస్లిం మైనారిటీల వర్గాలను కలిసి కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఈ రాష్ట్రానికి ఎందుకు అవసరమో వివరించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ లియాకత్ అలీ తాడికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ రహంతుల్లా అడుసుమల్లి శ్రీనివాస్ శుద్ధపల్లి కోటేశ్వరరావు జల్లి సుబ్బారావు కాకాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహానికి దండలు...'సిద్ధాంతాల'కు నివాళులు

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : ఊరికొక్క విగ్రహం పెట్టి, వాడకొక్క కాలనీకి పేరుపెట్టడమే ఆయన సిద్దాంతాలు సాధించనట్లా ? సంవత్సరంలో రెండు సార్లు దండ వేసి, దండమెట్టి.., మైకు పట్టి..నాలుగు మాటలు వల్లెకట్టి..'జై భీం' అంటూ కేకలు పెట్టడమే ఆయన ఆలోచనా విధానాలు ఆచరించడమా?తూ..తూ మంత్రంగా ఒక్క పూట కార్యక్రమాలతో పాలాభిషేకాలు చేయడమే అంబేద్కరిజమా..? అసలు వీళ్లంతా అంబేద్కర్ సిద్దాంతాలను ఆచరిస్తున్నారా..? లేక దార్శనికునికి లక్ష్యాలను నీరుగారుస్తున్నారా..? ఆయన ఏర్పాటు చేసిన రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్న వారు, ఉద్యోగులు, ఆయన పేరుచెప్పుకుని జీవించే దళిత సంఘాలు.. అంబేద్కర్ 'లక్ష్యాలకు,ఆయన సిద్దాంతాల'కే నివాళి అర్పిస్తున్నారా..? అంటే అవుననే అంటున్నారు కొందరు విమర్శకులు, విద్యావంతులు. నానాటికీ పెరగాల్సిన అంబేద్కర్ సిద్ధాంత అధ్యయనంతో అణాగారిన వర్గాలు రాజ్యాధికారానికి చేరువ కాకపోగా..75 ఏళ్ల స్వాతంత్ర్యంలో సమాంతర సమాజంతో పాటు విద్యా, సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదగలేక పోవడమే అంబేదక్రిజం ఆచరణ జరగడం లేదన్నది..వాస్తవమంటున్నారు. నేడు అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని...ప్రత్యేక కథనం. దార్శనికుడు అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్న దళిత ఉద్యోగులు ఏంచేస్తున్నారు.తిన్నామా...పడుకున్నామా..తెల్లారిందా అన్న చందంగా వారి స్వామికార్యం, స్వకార్యాలు చక్కబెట్టుకోవడం, వారి పిల్లలను టీచర్లగానో, ఐఎఏస్,ఐపిఎస్లుగా తీర్చిదిద్దాలనో కలలుకంటున్నారు. ప్రతి రూపాయిని వడ్డీ వ్యాపారస్తుల్లా పెట్టుబడులకు మళ్లిస్తున్నారు. ఏరు దాటాక అన్నట్లు అసలు వారు ఉద్యోగం ఎలా పొందారో మరచిపోతున్నారు. దళిత ఉద్యోగులందరూ వారి వారి స్వగ్రామాలలో ఆయా వర్గాలను కనీసం విద్యాపరంగాన్కైనా ఎందుకు చైతన్యం చేయలేక పోతున్నారు.? పేద పిల్లను ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చేర్పించేందుకైనా ఎందుకు ప్రోత్సహించలేక పోతున్నారు.? బోధించు, సమీకరించు..



పోరాడు అన్న అంబేద్కర్ సిద్దాంతాన్ని ఎంతమంది దళిత ఉద్యోగులు పాటిస్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఇదే. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్ కోటాలో సమర్థులను ఎన్నిక చేసేలా కనీన ప్రయత్నం చేయడంలేదు. అంబేద్కర్ పేరుతో వేల సంఘాలు ,సంస్థలు, వ్యవస్థలు ఉన్నాయి. ఒకటి, అర తప్ప మిగిలిన అన్నీ ఆయన పేరుచెప్పి, జై భీమ్ అంటూ కేకలు పెట్టేవే తప్ప ఆయన ఆశయాల సాధనలో క్రమం తప్పని భాగస్వామ్యం చేయగలిగేవి ఎన్ని..? దళితులుపై దాడులు, అత్యాచారాలు, దాష్టీకాలు జరిగినప్పుడు ఆయా సంఘాల మనుగడ కోసంమే పోరాటాలు చేస్తున్న పరిస్థితి. ఒకటి, రెండు రోజుల ప్రకటనలకు పరిమితమవుతున్న దుస్థితి. స్పష్టమైన ప్రణాళికతో దళితుల విద్య, ఆర్థిక,రాజకీయ, సామాజిక చైతన్యానికి నిత్యం సమర శంఖంపూరించాల్సిన సంఘాలు అచేతనావస్థలో ఉన్నాయి. అంబేద్కర్ సిద్దాంతాల సాధన అంటే జయంతి,వర్ధంతి కార్యక్రమాలప్పుడు దండలు వేయడం,దండం పెట్టడమనే క్రతువుగా సాగుతున్నాయి. ఈ పరిస్థితి మారాలి. భారీ విగ్రహాల్లోనో, స్మారక మందిరాల్లోనో, ప్రభుత్వ శిలాఫలకాల్లోనో అంబేద్కర్ ఆసయాల సాధన ఉండదని గుర్తెరిగి..దళిత సంఘాలు ఆయన ఆశయ రథాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని అంబేద్కర్వాదుల ఆకాంక్ష. స్వాతంత్ర్యానికి ఏళ్లు ముదిరినా రాజ్యాంగానికి సవరణలు పెరిగినా నేటికీ ఎస్సీ,ఎస్టీ వర్గాలలో ఆశించిన స్థాయిలో విద్యాభివృద్ధి జరగలేదన్నది అక్షరసత్యమంటున్నారు..నిపుణులు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో డ్రాపవుట్లు పెరుగుతూనే ఉన్నారు. బాలకార్మికుల సంఖ్య ఊహించని విధంగానే ఉంది.40,50 యేళ్ల చరిత్ర కలిగిన గ్రామాలలో దళిత వర్గాలలో ఒకరు,లేక ఇద్దరు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు ఇటీవలి కాలంలో సాధిస్తున్నారు. పిజిలు,యుజిలకు ఎంత మంది చేరు కుంటున్నారు.విభిన్న కారణాలతో ఇంటర్మీడియట్లోనే విద్యమానేసి సమాజానికి భారంగా మారుతున్న దళిత విద్యార్థుల సంఖ్య ప్రమాదకరంగా తయారయిందని కొందరు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాలు రాజకీయ కోణంలో అంబేద్కర్ పేరుతో నిర్వహించే పథకాలు, కార్యక్రమాలు సరేసరి. దళితులలో అక్షరాస్యతా శాతం పెరగకపోతే 'రాజ్యాధికారమనే ప్రధాన తాళపు చెవి' ఈ వర్గాలకు ఎప్పుడు లభించాలి. విద్వద్వారానే రాజ్యాధికారమనే అంబేద్కర్ ఆశయం ఎలా సాకారమవ్వాలి.? ఆశయాలు,లక్ష్యాల సాధనలో అంబేద్కర్ ప్రపంచంలోనే ఉన్నత మేధావిగా ఎదిగిన దళితుడు. కష్ట, నష్టాలకు ఓర్చుకొని ఆయన ఎదిగిన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం. భారత దేశ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, హక్కుల సాధకుడిగా కీర్తింపబడ్డమహనీయుడు...పక్కకిపోయి జయంతి, వర్ధంతి రోజులు పూల దండలకు అంకితమయ్యారు. ముందు తరాలకు అందించాల్సిన జ్ఞానం మృగ్యమైపోయి దండలు, దండాలకే ఆయన పరిమితమయ్యారు. నేటి దళిత యువతరానికి నాటి స్ఫూర్తి అందించే వారే కరువయ్యారు. ఆ మహనీయుడు అందించిన స్ఫూర్తి అందరికీ చేరాలంటే ఆయన సిద్ధాంతాలు, జీవిత పాఠాలు అందరి మధ్య చర్చించబడాలి.ఆచరణలో అమలు పరచబడాలి. లేకుంటే ఆయన ఆకాంక్షలు, లక్ష్యాలు విగ్రహాల్లాగే చలనం లేకుండా మిగిలిపోతాయి. ఆయన సిద్దాంతాల సాధన ఒక్క రోజులో జరిపే కార్యక్రమం కాదు. అది నిరంతర ప్రక్రియ.

# రానున్నది కూటమి ప్రభుత్వమే



తాడికొండ మేజర్ న్యూస్ : మరో రెండు మాసాలు ఓపిక పట్టండి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అమరావతి రాజధానిగా ఉంటుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో శనివారం ప్రజాగళం జరిగింది. ఈ సందర్భంగా రాజధాని ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. అమరావతి కోసం మహిళలు త్యాగం చేశారని మీ త్యాగం వృధా కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతా అభివృద్ధి జరగాలన్నదే తమ లక్ష్యం అన్నారు. వైజాగ్ ను ఆర్థిక నగరం గాను అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను అధికారంలో ఉండగానే 1995లో సైబరాబాద్ ను అభివృద్ధి చేశానని ఆనాడు ఎకరం రూ.లక్ష ఉందని అభివృద్ధి అనంతరం నేడు అక్కడ ఎకరం భూమి రూ. 100 కోట్లు ఉందని చెప్పారు. నేడు దేశంలోనే హైదరాబాదు ఆదర్శ నగరంగా నిలిచిందని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు జూన్ నాలుగున ఫలితాలు వస్తాయి, టిడిపి అధికారంలోకి వస్తుంది రాజధానిలో ఉత్సవాలు నిర్వహిస్తాం జగనాసురను వధిస్తామన్నారు. 10 కోట్లతో నిర్మించిన ప్రజా వేదికను జగన్ కూల్చివేశారని దానిని తిరిగి నిర్మిస్తామన్నారు. అమరావతి విషయంలో తాను ఎంతో ఆవేదన చెందానని ,అసెంబ్లీ కౌరవ సభ కాదని గౌరవ సభగా ఉంటుందన్నారు.జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ ఖర్చు రూ. 20 కోట్లు అని, కరుడుగట్టిన ఉగ్రవాది జగన్ అన్నారు. తన 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఇలాంటి నీచ ఆర్థిక నేరస్థుడును చూడలేదన్నారు. తాను అధికారంలో ఉండగా పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశానని తద్వారా పట్టిసీమ ద్వారా కృష్ణకు 150 టీఎంసీ నీటిని అందించామన్నారు. నదులను అనుసంధానం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు పాలిచ్చే ఆవును వదిలిపెట్టి తన్నే దున్నను తీసుకువచ్చారని వ్యంగంగా మాట్లాడారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ని నిర్వహిస్తామని, రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు .ఉద్యోగులకు పిఆర్సి, టీఏ,డీఏలు ఇవ్వటం లేదన్నారు. 26 వేల పోలీసు ఉద్యోగాలు ఏమి అయ్యాయని నిలదీశారు. రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా మారాయని ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధానిలోకి టాప్ యూనివర్సిటీలైన విట్ ,ఎస్ ఆర్ ఎమ్ లను తీసుకు వచ్చామని, తద్వారా రాజధాని పరిసర వాసులకు ఉపాధి అవకాశాలు లభించాయి అన్నారు అమరావతిని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. నేటికీ ఆరు లక్షల మందికి ఫీజు రీయింబర్స్మెంట్ అందలేదన్నారు. తాడికొండను పట్టివేదిస్తున్న మంచినీటి సమస్యను తీరుస్తామని, కొండ మల్లికార్జున స్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్డు నిర్మిస్తామని, అలాగే ఎస్సీలకు ఎకరం భూమి స్మశాన స్థలాన్ని కేటాయిస్తామని, రాజధాని సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ప్రధాన రహదారి వెంట ఇల్లు కోల్పోయిన వారిని ఆదుకుంటామని, అలాగే ఫిరంగిపురం కార్మిల్ మాత కొండకు సైతం ఘాట్ రోడ్డును ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు ఎంపీ అభ్యర్థి పి చంద్రశేఖర్, తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై బోరుగడ్డ అనిల్ కుమార్ ఫిర్యాదు కు స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్




గుంటూరు,మేజర్ న్యూస్ : గత సంవత్సరం ఏలూరు బస్టాండ్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడిన తీరుపై ఎస్సీ వర్గానికి చెందిన వాలంటీర్ ఏలూరు ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది స్పందించిన ఎస్పీ పవన్ కళ్యాణ్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయంపై బోరుగడ్డ అనిల్ కుమార్ న్యూఢిల్లీలోని నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. బోరుగడ్డ అనిల్ కుమార్ ఫిర్యాదు పై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్. పవన్ కళ్యాణ్ పై %ూవష% . 153, 504 మరియు 505(2) ల క్రింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చెయ్యాల్సిందగా ఏలూరు పోలీసు సూపరింటెం డెంట్ కి ఆదేశాలు జారీ చేసినట్లు బోరుగడ్డ అనిల్ కుమార్ తెలియజేశారు. గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రతి ఇంటికి గడప వద్దకే సంక్షేమ పాలన అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తూ నోటి దురుసుతో మాట్లాడిన పవన్ కళ్యాణ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బోరుగడ్డ అనిల్ కుమార్ హెచ్చరించారు. దీనికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు ప్రజలు సరైన సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని ముఖ్యంగా దేశంలోని ఆదర్శవంతమైన పాలన అందిస్తూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ పై ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదని అనిల్ కుమార్ మండిపడ్డారు. రానున్న రోజుల్లో దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ను అనిల్ కుమార్ కోరారు.

# ఇనుమేళ్ల వైసీపీ పార్టీ నుంచి 5 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక



ఈపూరు మేజర్ న్యూస్: మండలంలోని ఇనుమెళ్ళ గ్రామం నుండి తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఇనుమెల్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు 5 కుటుంబాలు పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు.వారు జీవీ ఆంజనేయులు సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి.వారందరికీ వినుకొండ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోతెలుగుదేశం కండువా లు కప్పి పార్టీలోకి జీవీ ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యమైన నమ్మి పార్టీలో కి వస్తున్న వారందరికీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటైనా నెరవేర్చని పార్టీ లోఎమ్మెల్యే గా వున్న బొల్లాకు అసలు ఇక్కడి ప్రజల్ని ఓటడిగే అర్హత ఎక్కడుందని ప్రశ్నిం చారు. బ్రహ్మనాయుడు చేసిన మోసాలకు ప్రజలకి సమాధానం చెప్పుకోలేకే వైకాపాలోని వారంతా తెలుగుదేశంలో చేరు తున్నా రని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయిన మేమంతా సిద్ధం ర్యాలీ



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : లీటర్ పెట్రోల్ పోయించలేదు, క్వార్టర్ మద్యం అందించలేదు, సత్తెనపల్లికి అన్న వస్తున్నాడు అని పిలుపునివ్వగానే జగన్మోహన్ రెడ్డి పై అభిమానం , నాపై ప్రేమతో చరిత్రలో నిలిచిపోయాలా హాజరై రోడ్ షోను జయప్రదం చేశారని, పేరుపేరునా మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం నియోజకవర్గ కార్యాలయంలో మేమంతా సిద్ధం రోడ్ షో దిగ్విజయమైన సందర్భంగా ఆయన ధన్యవాద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజాబలం అంటే జగన్మోహన్ రెడ్డిదేనఅన్నారు. ఆయనకున్న ప్రజాధరణ ప్రస్తుతం ఎవరికి లేదని వివరించారు. జగన్ రోడ్ షోకు జనం లేక వెలవెలా అని రాసిన ఈనాడు రామోజీకి బుద్ధి లేదని , ఇది దుర్మార్గపు రాతలు అన్నారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే పెరగాలని అభ్యర్థిస్తున్నానన్నారు. గెలుపు కోసం కాదు మెజార్టీ కోసమే కృషి చేయాలని నాయకులకు సూచించారు. పైసల కోసం కక్కుర్తి పడే వాడిని కాదని, మీ ప్రేమాభిమా నాల కోసం పరితపిస్తానన్నారు చచ్చేంత వరకు జగన్ వెంటే నడుస్తానని మరోమారు స్పష్టం చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లే జగనన్న సైనికులు అన్నారు. మన ప్రభుత్వం రాగానే వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈనెల 24వ తేదీన దేవరంపాడు నేతి వెంకన్న స్వామి వద్ద నామినేషన్ పత్రాలను పూజ చేయించుకుని ర్యాలీగా వచ్చి దాఖలు చేస్తానన్నారు. జగన్మోహన్ రెడ్డి వచ్చిన ఈ ర్యాలీకి.. జగనన్న టికెట్ ఇచ్చిన అంబటి నామినేషన్ కు అంతకంటే ఎక్కువ మంది జనం రావాలన్నారు. విశ్వాస ఘాతకులను ఓడించి , విశ్వాస పాత్రలను గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ,గుంటూరు జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు నియోజవర్గంలో ప్రజలతో మమేకమవుతున్నారని వివరించారు. అంబటి ఏ కార్యక్రమం చేసినా రాష్ట్రమంతా గమనిస్తుందన్నా రు. అంబటిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు పూర్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి, పలువురు నాయకులు మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధు లు, మండల పార్టీ కన్వీనర్లు ముఖ్య నాయకులు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

# టిడిపి నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరిక



మాచవరం ,మేజర్ న్యూస్ : మండలంలోని ఏమారం గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు టిడిపిని వేడి వైఎస్ఆర్ సీపీలో చేరారు. నరసరావుపేట లోని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కార్యాలయంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వైఎస్ఆర్సిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఏం వరం గ్రామ మాజీ సర్పంచ్ షేక్ మాబు సుభాని, మైనార్టీ నాయకులు షేక్ నన్నే, సయ్యద్ మోదిన్ బుడే, సయ్యద్ నాగులు మీరా,షేక్ చికెన్ సుభాని, కొలగాని కొండలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సింగరయ్య జడ్పిటిసి శివ యాదవ్, ఎంపీపీ టు చింతపల్లి పెద్ద సైదా , జిల్లా కార్యదర్శి జులుగు వెంకట నరసింహారెడ్డి, వైయస్సార్సీపి నాయకులు దొందేటి ఆదిరెడ్డి , శానంపూడి శివారెడ్డి గుర్రం గురవారెడ్డి శానంపూడి వీరారెడ్డి, వేమవరం గ్రామ సర్పంచ్ 3 పెరుగు రోసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లబండి ద్వారా జగన్ సీఎం మళ్లీ కావాలి ప్రచారం



మాచవరం మేజర్ న్యూస్ : మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ ముండ్లపాటి సుజాత చిన్న ఆంజనేయులు కుటుంబం ఎలక్షన్ కోడ్ దృష్ట్యా ప్రభుత్వ అనుమతితో ఎడ్ల బండి ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలంటూ, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంటరీ వైసీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ గెలుపొందాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గంగిరెడ్డిపాలెం తో పాటు గాంధీనగరంలో కూడా ప్రచార కార్యక్రమం ప్రజలను ఆలోచింప చేయిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి అభివృద్ధి పథకాల గురించి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్న ఆంజనేయులు మాట్లాడుతూ తాను గంగిరెడ్డి పాలెం లో అభివృద్ధి కార్యక్రమంలో సచివాల నిర్మాణం సీసీ రోడ్లు, గాంధీనగరం పాఠశాల నాడు నేడు ప్రహరీ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీలకు కులాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామం నాయకుల అందరితో కలిసి సీఎం జగన్ ని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.

# బిషప్ దీవెన్ లో గల్లా మాధవి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీమతి గళ్ళ మాధవి శనివారం గుంటూరులోని బిషప్ చిన్న బత్తిని భాగ్య య్యని ఆయన బంగ్లాలో కలిసి దీవెనలు అందుకున్నారు. సమర్థవంతులైన నాయకులు విజయ సింహాసనం అలంకరించాలని, ఆ భగవంతుని వేడుకున్నానని బిషప్ తెలియపరిచారు. గల్లా మాధవి మాట్లాడుతూ ఎన్నికల వేళలో బిషప్ దీవెనలు నాలో నూతన ఉత్సాహాన్ని రెట్టింపు చేసిందని మా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యా తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి కొలుపుల్లో పాల్గొన్న నసీర్!



గుంటూరు, మేజర్ న్యూస్ : శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం 13వ వార్డ్ లాలాపేటలో శ్రీ శ్రీ జక్కా వారి అంకమ్మ తల్లి కొలుపుల్లో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ గారు పాల్గొని జక్కమ్మ తల్లిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని ఆ తల్లి రాక్షసి సంహారం చేసినట్టు ప్రజలందరూ తమ ఓటును సైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించి దుష్ట వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిని సంహరించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

# జగన్ రెడ్డి పాలనతో విసిగి వేసారిన ప్రజలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నియంతృత్వ పోకడలతో ప్రజలను బానిసలుగా చూసిన జగన్ రెడ్డికి, ప్రజలు ఓటు అనే బ్రహ్మాస్త్రం ప్రయోగించబోతున్నారని, దుష్టపాలనకు అంతం పడబోతున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్ధి గళ్ళ మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి నుండి టీడీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. తొలుత 28వ డివిజన్ పరిధిలోని వడ్డెర కులానికి చెందిన 200కుటుంబాలు, కోయదొరలు 50 కుటుంబాలు,కాటిపాపలు కులానికి చెందిన 50కుటుంబాలు,చెంచుల కులానికి చెందిన 30 కుటుంబాలు స్థానిక టీడీపీ డివిజన్ అధ్యక్షుడు ఏపీ యాదవ్ ఆధ్వర్యంలో వైసిపిని వీడి టీడీపీలో చేరాయి.వీరికి టీడీపీ అభ్యర్ధి గళ్ళ మాధవి భర్త గళ్ళ రామచంద్రరావు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మోసాలకు ఎవరకు అతీతులు కారని ప్రజల నుండి కుటుంబ సభ్యుల వరకు అందరిని నట్టేట ముంచిన వ్యక్తి జగన్ రెడ్డి అని మాధవి మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ నేతలు , ప్రజలు పార్టీని వీడుతున్నారని ఇందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో చేరికలు జరుగుతున్నాయని, సంచార జాతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం జగన్‌రెడ్డి మోసం చేశారని, జగన్‌రెడ్డి సంచార జాతులకు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. టీడీపీ హాయాంలో ఏర్పాటు చేసిన సంచార జాతుల కార్పొరేషన్‌ను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. ఎస్సీ, ఎస్‌టీలకు మాదిరే సంచార జాతులకు కూడా ఎట్రాసిటీ యాక్ట్ తీసుకువస్తానని అమలు చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో సంచార జాతుల వారంతా చంద్రబాబును గెలిపించి ముఖ్యమంత్రిని చేస్తే సంచార జాతుల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.పార్టీలో చేరిన ముఖ్య నాయకుల్లో తన్నీరు ఆంజనేయులు, మల్లె ఈశ్వర్,నాంచారియా,బత్తుల సాంబశివరావు, చల్లా కోటేశ్వరావు, చంద్రగిరి వెంకటయ్య,దండగిరి శ్రీను, గంధం దుర్గ రావు, కుర్రపాటి బ్రహ్మం, భారత బాజీ,భారతి కవి నాగేశ్వరావు మరియు 28వ డివిజన్ కమిటీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీనే



గుంటూరు, మేజర్ న్యూస్ : బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 39వ డివిజన్ నేతాజీ నగర్ లో "జయహో బిసి" కార్యక్రమంకు ముఖ్య అతిదిగా హాజరయ్యి మాధవి ప్రసంగించారు. నిమ్మల శేషయ్య, తాళ్ళ వెంకటేష్ లు హాజరయ్యారు.ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... 2019 ఎన్నికల్లో వారిని ఊరించి, తనవైపు తిప్పుకొన్న వైసీపీ అధినేత, సీఎం జగన్.. అధికారంలోకి వచ్చాక వారిని అన్నివిధాలా అణచివేస్తున్నారు. పదవుల నుంచి పథకాల వరకు అన్నింటిలోనూ అన్యాయం చేశారు. బీసీలకు గత చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన 34 రకాల పథకాలను సీఎం జగన్ అధికారంలోకి వస్తూ వస్తూనే అటకెక్కించారు. బీసీలకు మెరుగైన విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య లాంటి పథకాలు వారికి అందకుండా చేశారు. నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టు పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఇస్తామన్న జగన్ ఆ హామీని ఎప్పుడో అటకెక్కించారు. 90 శాతం పనులు తాడేపల్లి ప్యాలెస్ పెద్దల అనుచరులకే దక్కాయి. బీసీ భవనాల నిర్మాణాలను అర్ధాంతరంగా నిలిపేయడం, బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సైతం దారిమళ్లించడం, 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడం వంటివి బీసీల పట్ల జగన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో చాటిచెబుతున్నాయని మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య,రుస్తుం బాబు,శ్రీకాంత్,జానా సుబ్బారావు, కందిమళ్ల ఈశ్వర్, షేక్ రఫీ,పొగర్తి కృష్ణ, చంద్రగిరి బాబు, ఉప్పుటూరి పేరేయ్య,ఆళ్ళ హరి, వేములపల్లి శ్రీ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలలో శ్రీ చైతన్య ప్రభంజనం



గుంటూరు : జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో శ్రీచైతన్య తన సత్తాచాటింది. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో స్టేట్ హైయెస్ట్ మర్బ్డ ఎం.పి సి విభాగం లో ఎం ఉమా మహేశ్వరీ (హాల్ టికెట్ నెంబర్ 2414132 858) 466 మార్కులు, ఏ. నాగ ప్రాణ డీప్ (హాల్ టికెట్ నెంబర్. 241511 2513) 466 మార్కులు, జి వైష్ణవి (హాల్ టికెట్ నెంబర్. 2415111287) 466 మార్కులతో ముగ్గురు స్టేట్ సెకండ్ స్థానంలో నిలిచారు బై పి సి విభాగంలో సి హెచ్ శ్రీ వెంకట అఖిల (హాల్ టికెట్ నెంబర్. 2414111155) 434 మార్కులు, పి .కారుణ్య ప్రియదర్శి (హాల్ టికెట్ నెంబర్. 2414113530) 434 మార్కులు, జె శ్రీ కీర్తన ( హాల్ టికెట్ నెంబర్ . 2414132269) 434 మార్కులు, బి అలేఖ్య (హాల్ టికెట్ నెంబర్. 2414134118) 434 మార్కులు. షేక్ నిహాల్ పర్వీజ్ ( హాల్ టికెట్ నెంబర్. 2415114418) 434 మార్కులు, ఏ లోహిత (హాల్ టికెట్ నెంబర్. 2416117146) 434 మార్కులు సాధించి, స్టేట్ ముడవ స్థానంలో నిలిచారు. వీటితో పాటు ఎం పి సి విభాగం లో 465 మార్కులకు పైగా 12 మంది, 464 మార్కులకు పైగా 33 మంది, 460 మార్కులకు పైగా 538 మంది, 450 మార్కులకు పైగా 1558 మంది, 400 మార్కులకు పైగా 4362 మంది సాధించారు. బైపీసీ విభాగంలో 430 మార్కులకు పైగా 52 మంది 420 మార్కులకు పైగా 188 మంది 400 మార్కులకు పైగా 427 మంది సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాలలో స్టేట్ హైయెస్ట్ మర్బ్డ ఎంపీసీ విభాగంలో 991 మార్కులు ఎం విద్య వైష్ణవి (హాల్ టికెట్ నెంబర్. 2414211235), 989 మార్కులు ఆర్. సౌజన్య (హాల్ టికెట్ నెంబర్. 2414218273), 989 మార్కులు పి.దీపిక (హాల్ టికెట్ నెంబర్ . 24142269 54), 989 మార్కులు షేక్ నున్నా అర్షియా (హాల్ టికెట్ నెంబర్ . 2415212235), 989 మార్కులు ఎస్ ఉష చౌదరి (హాల్ టికెట్ నెంబర్ . 241521 3063), బైపీసీ విభాగం లో 987 మార్కులు జి . ఆకాంక్ష (హాల్ టికెట్ నెంబర్ 2415213190), 986 మార్కులు ఎండీ అర్షియా తహసీన్ ( హాల్ టికెట్ నెంబర్. 2414 226861) సాధించినారు, అదే విధంగా 980 మార్కులకు పైగా 285 మంది 970 మార్కులకు పైగా 588 మంది 950 మార్కులకు పైగా 1573 మంది 900 మార్కులకు పైగా 3852 మంది సాధించారు. గుంటూరు లోని విద్యాసంస్థలన్నిం టిలోను శ్రీ చైతన్య అగ్ర స్థానంలో నిలిచిందని ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్ తెలియజేసి నారు. ఈ విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను డీన్స్ కిషోర్ కుమార్, చంద్రశేఖర్, క్రిష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ప్రిన్సిపాల్స్ శాంత కుమారి, భారతీ దేవి, సంజయ్, సీతం రాజు, నాగుల్ మీర, గోపి కృష్ణ, బాల సుబ్రమ ణ్యం, కనగాల శ్రీనివాసరావు, అన్ని క్యాంపస్ ప్రిన్సిపల్స్, ఆధ్యాపకులు అభినందనుల తెలియజేసినారు.

# చంద్రబాబుకు ఉన్నంత నెగెటివిటీ నాకు లేదు



మంగళగిరి,మేజర్ న్యూస్: చంద్రబాబు కు ఉన్నంత నెగెటివిటీ తనకు లేదని,ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.మేమంత సిద్ధం బస్సు యాత్ర శనివారం మంగళగిరి కి చేరుకొంది.మంగళగిరి పరిధిలోని సీ కే కన్వెన్షన్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేనేత కార్మికులతో ముఖాముఖి అయ్యారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు.గత చంద్రబాబు పాలనను మీరు చూశారు...58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు... ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడని, 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.చేనేత కార్మికుల ను కూడా చంద్రబాబు మోసం చేశాడని, 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోమని సూచించారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని, గతంలో 98 శాతం హామీలను ఎగ్గొట్టారని,2 శాతం హామీలను మాత్రమే నెరవేర్చారని గుర్తుచే శారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించాలని కోరారు.ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇళ్లైనా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారని అన్నారు.నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించామని తెలిపారు. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనదని.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధి జరిగిందన్నారు .గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అమలు చేసిన సందర్భం ఉందా?. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశామని, 1.06లక్షల మందికి లబ్ధి జరిగిందని తెలియజే శారు. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదన్నారు. దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని,నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు.ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదని గుర్తుచేశారు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనదని, పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చిందని తెలిపారు.50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదేనని, దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్నా.. చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదని,కుప్పంలో కూడా బీసీలే ఎక్కువని.. అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు.మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చెల్లెమ్మకు టికెట్ ఇచ్చామని తెలిపారు.మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయని, లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ధి జరిగిందన్నారు. నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదిఅని తెలిపారు.పేదలకు మంచి జరిగితే అడ్డుకునే వాడు రాజకీయ నాయకుడా?. మేనిఫెస్టోలో చెప్పే ప్రతీ హామీని నెరవేర్చిన ప్రభుత్వం మనదని అన్నారు. మంగళగిరిలో పేదలకు 54వేల ఇళ్ల స్థలాలు ఇస్తే చంద్రబాబు అడ్డుకున్నాడని,మీ ఇళ్ల పట్టాలు అడ్డుకున్నది చంద్రబాబే అని పేర్కొన్నారు. అందుకే ఓటు వేయమని అడిగినప్పుడు చంద్రబాబును నిలదీయండి' అని కోరారు.

# మద్యం నియంత్రణపై దృష్టి సారించాలి:
# సెబ్ జేసీ అరుణ్ రావు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మద్యం నియంత్రణపై దృష్టి సారించాలని రాష్ట్ర స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ( సెబ్) జాయింట్ కమిషనర్ బత్తుల అరుణ్ రావు సూచించారు. శనివారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని గుంటూరు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ నందు ఎన్నికల సందర్భంగా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు దిశా నిర్దేశం చేశారు